**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :165 | సోమవారం, జనవరి 13,2025 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2





## విద్యార్థి రాజకీయాలు చారిత్రక అవసరం

**సైద్ధాంతిక భావజాలం లేనందునే ఫిరాయింపులు.. యూనివర్సిటీలకు పూర్వ వైభవం తీసుకొస్తున్నాం**

**ఎవరు సలహాలిచ్చినా స్వీకరించేందుకు సిద్ధం.. విద్యాసాగర్‌రావు సహకారం రాష్ట్రానికి అవసరం**

**కేంద్ర మంత్రులు సహకరించాలి: సీఎం రేవంత్.. హైడ్రా.. అభినందనీయం: విద్యాసాగర్‌రావు**

**విద్యాసాగర్‌రావు స్వీయచరిత్ర ‘ఉనిక’ ఆవిష్కరణ**

హైదరాబాద్, జనవరి 12 : విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల రాజకీయాలు చారిత్రక అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో సైద్ధాంతిక భావజాలం ఉన్నవారు లేకపోవడం వల్లే పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థి రాజకీయాల్లో సిద్ధాంతపరంగా రాణించిన వారుంటే.. ప్రజాప్రతినిధులుగా అధికారంలో ఉన్నా, లేకపోయినా.. నమ్మిన సిద్ధాంతం కోసం దశాబ్దాలపాటు జీవితాలను త్యాగం చేస్తారని తెలిపారు. ప్రజా సమస్యలపై విద్యార్థి సంఘాలు పోరాటాలు చేయడం వల్లనే చైతన్యం వస్తుందని, ఆయా సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల పోరాటం కంటే.. ఓయూ, కేయూ విద్యార్థులు ముం దుండి ఉద్యమించడం వల్లనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని అన్నారు. అలాంటి విద్యార్థి రాజకీయాలను తెలంగాణలో పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని పార్టీలూ విద్యార్థి రాజకీయాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఆదివారం తాజ్‌కృష్ణాలో జరిగిన ఓ కార్యక్రమంలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్.విద్యాసాగర్‌రావు స్వీయచరిత్ర ‘ఉనిక’ పుస్తకాన్ని

(మిగతా 2వ పేజీలో)

# స్వచ్ఛ ఎనర్జీ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం: సీఎం

**1995-96లో మేమే దీపం కనెక్షన్లు ఇచ్చాం**

నేడు దీపం-2 కింద

ఏటా 3 ఉచిత సిలిండర్లు

గోదావరి బేసిన్‌లో గ్యాస్‌ను రాష్ట్రంలో ఉపయోగించుకునేందుకు సహకారం

ఈ రంగంపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం

పన్నులు 24 శాతానికి పెంపు

దీంతో వేరే రాష్ట్రాలకు వెళ్లిపోయిన కంపెనీలు


మేమొచ్చాక పన్నులను 5 శాతానికి తగ్గించాం

పెట్టుబడిదారులకు స్నేహపూర్వక వాతావరణం



తిరుపతి, జనవరి 12 : కాలుష్య రహిత ఇంధన వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రాన్ని గ్రీన్ అండ్ క్లీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆదివారం సాయంత్రం తిరుపతిలోని హోటల్ తాజ్‌లో ఏజీ అండ్ పీ ప్రథమ్-థింక్ గ్యాస్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతి?థిగా పాల్గొన్నారు. ఇంధన రంగంలో దేశంలోనే అతిపెద్ద ప్రైవేటు సంస్థల్లో ఒకటైన ఏజీ అండ్ పీ సంస్థ తమ కార్యకలాపాలను మరింతగా విస్తరిస్తుండడాన్ని అభినందించారు. తిరుపతి నుంచి నూతన సీఎన్‌జీ, పీఎన్‌జీ ప్రాజెక్టులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఫ్యుయెల్ ఎనర్జీలో మార్పులు వస్తున్నాయని చెప్పారు. ఒకప్పుడు కట్టెల పొయ్యి మీద

(మిగతా 2వ పేజీలో)



## 6 నెలల్లో 3,750 కి.మీ రోడ్లు 22,500 మినీ గోకులాల నిర్మాణం: పవన్ కల్యాణ్

మంత్రుల సమీక్షలో రచ్చ...

## ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య తోపులాట

కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో మంత్రుల సమీక్ష

హాజరైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు

ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా అడ్డుకున్న కౌశిక్ రెడ్డి

కౌశిక్ రెడ్డిని బయటికి తీసుకెళ్లిన పోలీసులు





## నేటి నుంచే మహా కుంభమేళా!

45 రోజుల పాటు నిర్వహణ.. కోట్లాదిగా రానున్న భక్తులు

విస్తృత ఏర్పాట్లు చేసిన యూపీ.. ఏఐ సాంకేతికతతో దిశా నిర్దేశం

ఈ నెల 26 నుంచి

## మరో 4 పథకాలు

16 నుంచి గ్రామ సభలు: పొంగులేటి






## అగ్ర రాజ్యం.. అసాధ్యం కాదు

మన యువత సామర్థ్యాలతో కచ్చితంగా ఎదుగుతాం: ప్రధాని

# విద్యార్థి రాజకీయాలు చారిత్రక అవసరం

సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఒకప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి రాజకీయాల్లో ఓవైపు జార్జిరెడ్డి, మరోవైపు సాగర్‌జీ (విద్యాసాగర్‌రావు) వంటివారు నమ్మిన సిద్ధాంతం కోసం గట్టిగా నిలబడ్డారని తెలిపారు. విద్యార్థి దశలో సిద్ధాంతపరమైన భావజాలం ఉన్నవారు తక్కువగా ఉండడం, విద్యార్థి రాజకీయాల్లో చైతన్యం కోల్పోవడం వల్లనే ప్రజాప్రతినిధులు కావాలనుకుంటున్న వారు ఏ పార్టీ అయినా ఫరవాలేదని, తమకు పదవి ఉంటే చాలునని అనుకుంటున్న పరిస్థితులు నెలకొన్నాయని రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. 'పార్టీ ఫిరాయింపులపై నేను మాట్లాడితే బాగోదేమో' అంటూ నే.. తనదైన శైలిలో పై వ్యాఖ్యలు చేశారు.

**మూడో తరం కనిపించడంలేదు..**

విద్యార్థి రాజకీయాల్లో మొదటి తరంలో బూర్గుల రామకృష్ణారావు, పీవీ నర్సింహారావు, మర్రి చెన్నారెడ్డి, రెండో తరంలో జైపాల్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు, దత్తాత్రేయ వంటివారు రాణిస్తే.. మూడో తరంలో ఎవరూ కనిపించడం లేదని సీఎం రేవంత్ అన్నారు. యూనివర్సిటీలు ఉనికి కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయని, వాటికి పూర్వవైభవం కల్పించేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపా రు. మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు ఉమ్మడి గవర్నర్‌గా బాధ్యతలను సమర్థంగా నిర్వహించిన విద్యాసాగర్‌రావు.. తెలంగాణ గౌరవాన్ని నిలబెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ఐదు దశాబ్దాలపాటు ప్రజా జీవితంలో ఎలాంటి ఆరోపణలు ఎదుర్కొనకపోవడం విద్యాసాగర్‌రావు గొప్పతనమని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరు సలహాలిచ్చినా తీసుకోవడానికి తనకు ఎలాంటి భేషజాలు లేవని, ముఖ్యంగా సాగర్‌జీ వంటి అనుభవజ్ఞుల సహకారం ఎంతో అవసరమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్‌తోపాటు బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్ వంటివారు సహకరించాలని కోరారు. జల్లికట్టు సమస్య వస్తే.. తమిళనాడులో అన్ని పార్టీలూ కేంద్రంతో పోరాటం చేసి సాధించుకున్నాయని, తెలంగాణ అభివృద్ధి విషయంలో కూడా అన్ని పార్టీలు ఒక్కటి కావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సీహెచ్.విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేయడం, మూసీ పునరుజ్జీవం కోసం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ప్రపంచదేశాల్లోని ముఖ్యనగరాలకు దీటుగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడం ప్రశంసనీయమని పేర్కొన్నా రు.

**ఉన్నత పదవులకు వన్నె తెచ్చిన విద్యాసాగర్‌రావు: దత్తాత్రేయ**

విద్యాసాగర్‌రావు అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా పోటీ చేసినప్పుడు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయనకు తానే బీ ఫాం ఇచ్చానని అన్నారు. ఎన్నో ఉన్నత పదవులకు ఆయన వన్నె తెచ్చారని ప్రశంసించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరుకావడం మంచి పరిణామమన్నారు. ఒడిసా గవర్నర్ హరిబాబు మాట్లాడుతూ.. గోదావరి, కృష్ణా జలాల సద్వినియోగం కోసం విద్యాసాగర్‌రావు విశేష కృషి చేశారన్నారు. రాష్ట్ర మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. నమ్మిన సిద్ధాంతం కోసం విద్యాసాగర్‌రావు రాజీ పడకుండా నిలిచారన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, బీజేపీ ఎంపీలు కె.లక్ష్మణ్, డీకే అరుణ, కేంద్ర మాజీ మంత్రి టి.సుబ్బిరామిరెడ్డి, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఎనర్జీ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం: సీఎం

వంట చేసుకునే వాళ్లమని, ఉమ్మడి రాష్ట్రంలో 1995-96 నడుమ ఎల్పీజీ కనెక్షన్లు (దీపం) మంజూరు చేశామని గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతి కుటుంబానికీ దీపం-2 పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. తాజాగా స్వచ్ఛమైన, సురక్షితమైన సహజ వాయువుతో కూడిన సీఎన్‌జీని పైపులైను ద్వారా ఇంటింటికీ సరఫరా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. '2014-19 నడుమ రాష్ట్రంలో రూ.11,120 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు, 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్ల మంజూరుకు మా ప్రభుత్వమే భాగ్యనగర్ గ్యాస్, గోదావరి గ్యాస్, మేఘా గ్యాస్, ఐవోసీ, ఏజీ అండ్ పీ కంపెనీలకు అనుమతి ఇచ్చింది. అప్పట్లో నేను ముఖ్యమంత్రిగా నాచురల్ గ్యాస్ ట్యాక్సేషన్ 8 శాతం ప్రకటించగా.. గడచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. పైగా పన్నులను 24 శాతానికి పెంచేయడంతో ఈ సంస్థలు రాష్ట్రంలో తమ కార్యకలాపాలను నిలిపివేసి పొరుగు రాష్ట్రాలకు వెళ్లాయి. ఇప్పుడు మా ప్రభుత్వం ఈ పన్నులను తిరిగి 5 శాతానికి తగ్గించింది. కొన్ని నెలల కిందట శ్రీసిటీలో గ్యాస్ ఇన్‌ఫ్రా యూనిట్ ప్రారంభించాం. గత ఐదు నెలల్లో ఆ కంపెనీ 51 సంస్థలతో సంబంధాలు ఏర్పరచుకుని వేగంగా అభివృద్ధి చెందుతోంది' అని తెలిపారు. ఇటీవల ప్రధాని మోదీ విశాఖలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులో భాగంగా ఎన్‌టీపీసీ, జెన్‌కో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టును రూ.1.80 లక్షల కోట్లతో ప్రారంభించిన సంగతిని సీఎం గుర్తు చేశారు. రిలయన్స్ సంస్థ బయో ఫ్యుయెల్‌ను రూ.60 వేల కోట్ల పెట్టుబడితో 500 ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రీన్ కో ద్వారా సోలార్ విండ్, పంప్డ్ ఎనర్జీ వంటి వాటిపైన, అలాగే కాకినాడ పోర్టులో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుపైన రాష్ట్రప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ఏజీ అండ్ పీ కంపెనీ రానున్న ఐదేళ్లలో రూ.10 వేల కోట్ల పెట్టుబడితో పది వేల మందికి ఉపాధి అందించేందుకు కృషి చేస్తోందని, ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. తర్వాత హోటల్ తాజ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం సీఎన్‌జీ ఆధారిత వాహనాల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అలాగే సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా చెత్త సేకరణ కోసం సీఎన్‌జీ వాణిజ్య వాహనాలను తిరుపతి మున్సిపల్ కమిషనర్‌కు అప్పగించారు. రేణిగుంట మండలం గాజులమండ్యంలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్కును, సీఎన్‌జీ స్కిల్ డెవల్‌పమెంట్ సెంటర్‌ను, చిత్తూరులో ఏజీ అండ్ పి ప్ర?థమ్ థింక్ గ్యాస్ సీఎన్‌జీ మదర్ స్టేషన్‌ను ప్రారంభించి.. నెల్లూరులో ఎస్‌సీఎన్‌జీ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. ఏజీ అండ్ పీ కంపెనీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన జపాన్ ప్రతినిధులతో కూడా ఆయన సమావేశమయ్యారు.

**తిరుచానూరులో పైపులైను ద్వారా వంట గ్యాస్**

ముఖ్యమంత్రి ఆదివారం సాయంత్రం తిరుచానూరులో ఏజీ అండ్ పీ కంపెనీ పైపులైన్ ద్వారా వంట గ్యాస్ సరఫరాను ప్రారంభించారు. ఆయన విమానాశ్రయం నుంచి తిరుచానూరు పాత రేణిగుంట రోడ్డులో బనియన్ ఫ్యాక్టరీ సమీపంలో శరవణ, లీలావతి దంపతుల ఇంటికి వెళ్లారు. ఇంట్లో పైప్డ్ నాచురల్ గ్యాస్ సరఫరాను స్విచాన్ చేసి ప్రారంభించారు. స్వయంగా స్టవ్ వెలిగించి పాలు కాచి టీ తయారు చేశారు. తన చేతులతోనే ఆ దంపతులకు, అలాగే మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి, కలెక్టర్ వెంకటేశ్వర్‌కు, ఎమ్మెల్యే పులివర్తి నానికి అందించారు. ఆ కుటుంబీకులతో కొంతసేపు ముచ్చటించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శరవణ కుటుంబం సొంత ఇల్లు కట్టుకోవడానికి రూ.4 లక్షలు, పాడియావుల కొనుగోలుకు మరో రూ.2 లక్షలు.. మొత్తం రూ.6 లక్షల ఆర్థిక సాయాన్ని తక్షణం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. సాక్షాత్తూ సీఎం తమ ఇంటికి వచ్చి స్వయంగా టీ కాచి అందించడం, తమతో కూర్చుని సమస్యలు అడిగి తెలుసుకోవడం, రూ.6 లక్షల తక్షణ ఆర్థిక సాయం ప్రకటించడంతో తమకు సంక్రాంతి ఒకరోజు ముందుగానే వచ్చిందంటూ ఆ కుటుంబం ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయింది.

# నేటి నుంచే మహా కుంభమేళా!

**45 రోజుల పాటు నిర్వహణ.. కోట్లాదిగా రానున్న భక్తులు**

**విస్తృత ఏర్పాట్లు చేసిన యూపీ.. ఏఐ సాంకేతికతతో దిశా నిర్దేశం**



ప్రయాగ్‌రాజ్, జనవరి 12: మహా కుంభమేళా సోమవారం నుంచి ప్రారంభంకానుంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తు న్న ఈ మహాకుంభ మేళా మొత్తం 45 రోజుల పాటు సాగనుంది. పుష్య పౌర్ణమి ని పురస్కరించుకుని సోమవారం తొలిపుణ్యస్నానంతో ఈ మహా క్రతువుకు యూపీ సర్కారు శ్రీకారం చుట్టనుంది. గంగ, యమున, సరస్వతి నదుల సంగమ ప్రాంతంలో నిర్వహించే మహా కుంభమేళాకు దేశ, విదేశాల నుంచి దాదాపు 35 కోట్ల మంది ప్రజలు హాజరవుతారని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ మేరకు కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేసింది. మహాకుంభమేళా సోమవారం లాంఛనంగా ప్రారంభం కానుండగా.. దీనికి రెండు రోజుల ముందు అంటే శనివారమే 25 లక్షల మంది ప్రజలు పవిత్ర స్నానా లు ఆచరించారని అధికారులు తెలిపారు. ఇక, మహాకుంభమేళా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో తరచుగా పరిశీలించిన సీఎం యోగి ఆదిత్యనాథ్.. దీనిని భారత దేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా అభివర్ణించారు. ఆధునికతకు, స్వచ్ఛతకు, భద్రతకు అతి పెద్ద ఉదాహరణగా నిలుస్తుందన్నారు. "ఇది కేవలం ఓ మతానికి సంబంధించిన కార్యక్రమం కాదు. సామాజిక, ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీక" అని సీఎం ఉద్ఘాటించారు. ఇక, ప్రభుత్వ భవనాలు సహా మహా కుంభమేళా జరిగే చోట భారీ ఎత్తున హిందూ ధర్మాన్ని కళ్లకు కట్టినట్టు చూపించే కుడ్య, తైలవర్ణ చిత్రాలను రూపొందించారు. పూర్ణ కుంభ, శంఖు ఆకృతులు భక్తులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ఎక్కడికక్కడ సమూహ నిర్వహణ విధానాలను అవలంభిస్తున్నారు. ఆదివారం(జనవరి 12) స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని(జాతీయ యువజన దినోత్సవం) ప్రయాగ్‌రాజ్‌లో 'యువ మహాకుంభ్'ను నిర్వహించారు.

# అగ్ర రాజ్యం.. అసాధ్యం కాదు

**మన యువత సామర్థ్యాలతో కచ్చితంగా ఎదుగుతాం: ప్రధాని**




న్యూఢిల్లీ, జనవరి 12: భారతీయ యువత శక్తిసామర్థ్యాలతో కచ్చితంగా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఆవిర్భవిస్తుందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. మనదేశం అగ్రరాజ్యంగా అభివృద్ధి చెందడం కష్టమని కొందరు అంటుంటారని.. కానీ అసాధ్యమైతే కాదని తేల్చి చెప్పారు. 'వికసిత్ భారత్' స్ఫూర్తితో ప్రతి అడుగు, విధానం, నిర్ణయం తీసుకుంటే.. భారత్‌ను ఎవరూ ఆపలేరని తెలిపారు. స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకుని ఆదివారమిక్కడ నిర్వహించిన జాతీయ యువజనోత్సవంలో.. దేశం నలుమూలల నుంచీ వచ్చిన 'వికసిత్ భారత్ యువ నేతల చర్చ'ను ఆయన ప్రారంభించారు. ఏ దేశమైనా ముందుకు సాగడానికి భారీ లక్ష్యాలు పెట్టుకోవాలని, భారత్ ఇప్పుడదే చేస్తోందని ఈ సందర్భంగా అన్నారు. వివిధ రంగాల్లో నిర్దేశించుకున్న లక్ష్యాలను గడువు కంటే ముందే చేరుకుంటున్నామని చెప్పారు. "1930ల్లో దారుణ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడి అమెరికా అగ్రరాజ్యంగా మారింది. కనీస మౌలిక వసతులు కూడా లేని వెనుకబడిన దేశంగా ఉన్న సింగపూర్ ప్రఖ్యాత ఆర్థిక శక్తిగా ఆవిర్భవించింది. భారీ లక్ష్యాలను నిర్దేశించుకుని చిత్తశుద్ధితో వాటిని నెరవేర్చుకునేందుకు కృషిచేయాలని ఈ రెండు ఉదాహరణలు నొక్కిచెబుతున్నాయి. బహిరంగ మల విసర్జన దేశంగా మారాం. కొవిడ్ వ్యాక్సిన్లు ఉత్పత్తి చేశాం. ప్రజలందరికీ అందించాం. వచ్చే దశాబ్దంలో ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వాలని ఆశిస్తున్నాం. ఈ దిశగా పూర్తి అంకితభావంతో పనిచేస్తున్నాం. వచ్చే దశాబ్దంలో మన ఎకానమీ రూ.10 లక్షల కోట్లకు చేరుతుంది. 2047 వరకు ఈ పాతికేళ్లూ మన దేశానికి స్వర్ణయుగం (అమృతకాలం). మన యువత వికసిత్ భారత్ కల నెరవేరుస్తారని నాకు సంపూర్ణ విశ్వాసం ఉంది' అని మోదీ తెలిపారు. యువతరంపై స్వామి వివేకానందకు చాలా నమ్మకం ఉండేదని.. అన్ని సమస్యలకూ వారే పరిష్కారాలు కనుక్కుంటారని చెప్పేవారని చెప్పారు. తనకు కూడా వారిపై నమ్మకం ఉందని అన్నారు. వివేకానందుడికి నివాళులర్పించారు. ఈ నెల 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా ఇండొనేషియా అధ్యక్షుడు ప్రభోవో సుబియాంతో హాజరుకానున్నారు. భారత్ నుంచి ఇండొనేషియా బ్రహ్మోస్ క్షిపణలు కొనుగోలు చేయనుందనే కథనాల నడుమ సుబియాంతో పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఒప్పందం విలువ 450 మిలియన్ డాలర్లుగా ఉండే అవకాశం ఉందని రక్షణశాఖ వర్గాల ద్వారా తెలిసింది. భారత పర్యటన ముగిసిన వెంటనే సుబియాంతో పాకిస్థాన్ వెళ్లాలనుకున్నారని, అయితే భారత్ అభ్యంతరం తెలపడంతో తన నిర్ణయాన్ని మార్చుకున్నారని సమాచారం. కాగా, అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారత్ తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరుకానున్నారు.



# ఆరు నెలల్లో 3,750 కి.మీ రోడ్లు..

**22,500 మినీ గోకులాల నిర్మాణం: పవన్ కల్యాణ్**

అమరావతి, జనవరి 12 : ఆరు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సీసీ రోడ్ల నిర్మాణంలో రికార్డులు సృష్టించామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖ ముఖ్యమైన మైలురాయి సాధించిందని పేర్కొన్నారు. వైసీపీ ఐదేళ్ల కాలంలో రాష్ట్రం మొత్తం 1,800 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు నిర్మిస్తే, తాము ఆరు నెలల్లోనే 3,750 కి.మీ. మేర సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లల్లో 268 మినీ గోకులాలు నిర్మిస్తే.. తాము 22,500 నిర్మించామని వెల్లడించారు. పీవీటీజీ ఇళ్ల కోసం గత జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.91 కోట్లు ఖర్చు చేస్తే, తాము ఆరు నెలల్లోనే రూ.750 కోట్లు ఖర్చు చేశామని వివరించారు.



# ఈ నెల 26 నుంచి మరో 4 పథకాలు

**16 నుంచి గ్రామ సభలు: పొంగులేటి**

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి 4 పథకాలను ప్రారంభించనుందని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అధికారులు ఈ నెల 16 నుంచి గ్రామాలకు వెళ్లి పారదర్శకంగా అర్హులను ఎంపిక చేసి సంక్షేమ పథకాలు అందేలా చూ డాలన్నారు. ఆదివారం హనుమకొండ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై మంత్రి పొంగులేటి ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉగాది నుంచి రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం ఇవ్వటానికి సన్నద్ధం చేస్తున్నట్లు పొంగులేటి తెలిపారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు రెండు విడతలుగా రూ.12వేలు అందజేస్తామన్నారు.

**పొంగులేటికి తప్పిన ప్రమాదం**

వరంగల్‌లో సమీక్ష అనంతరం ఖమ్మం తిరిగి వెళ్తుండగా పొంగులేటి కారుకు ప్రమాదం వాటిల్లింది. రాత్రి 8.45గంటల సమయంలో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం-చింతపల్లి గ్రామాల మధ్యలో ఆయన ప్రయాణిస్తున్న కారు రెండు టైర్లు పేలాయి. డ్రైవర్ అప్రమత్తతతో ప్రమాదం తప్పింది. అనంతరం మంత్రి తన అనుచరులు, పోలీస్ ఎస్కార్ట్ వాహనంలో ఖమ్మంలోని తన నివాసానికి చేరుకున్నారు.

## మంత్రుల సమీక్షలో రచ్చ...

**ఎమెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య తోపులాట**

**కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో మంత్రుల సమీక్ష**

**హాజరైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు**

**ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా అడ్డుకున్న కౌశిక్ రెడ్డి**

**కౌశిక్ రెడ్డిని బయటికి తీసుకెళ్లిన పోలీసులు**



కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మంత్రుల సమీక్ష రసాభాస అయింది. మంత్రుల సమక్షంలోనే ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ కొట్టుకోబోయారు. కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఇతర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అయితే, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అభ్యంతరం చెప్పారు. సంజయ్ గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ లోకి వెళ్లారు. ఇదే అంశాన్ని కౌశిక్ రెడ్డి నేటి మంత్రుల సమీక్షలో ప్రస్తావించారు. నువ్వు ఏ పార్టీ తరఫున గెలిచావు? ఆ తర్వాత ఏ పార్టీలోకి వెళ్లావు?... అసలు నీ పార్టీ ఏది? అంటూ కౌశిక్ రెడ్డి... సంజయ్ పై మండిపడ్డారు. దాంతో, ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం నెలకొంది. ఇరువురు నేతలు పరుష పదజాలంతో దూషించుకున్నారు. ఒకరినొకరు నెట్టుకునే వరకు వెళ్లింది. దాంతో అక్కడున్న నేతలు కౌశిక్ రెడ్డిని నిలువరించారు. ఈ దశలో పోలీసులు రంగప్రవేశం చేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని సమీక్ష నుంచి బయటికి తీసుకెళ్లారు.






## స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

రాయచోటి – జనసముద్రం డైలీ న్యూస్ జనవరి,12 ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (APUS) రాయచోటి డివిజన్ కార్యాలయంలో ప్రపంచానికి భారతీయ సనాతన ధర్మం గొప్పతనాన్ని తెలియజేసిన మహనీయుడు స్వామి వివేకానందుని జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆపస్ జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ ప్రపంచానికే భారతదేశం జ్ఞాన బిక్ష పెట్టిందని జ్ఞానానికి నిలయమని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా గౌరవాధ్యక్షులు సెట్టెం ఆంజనేయులు గారు మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం ఉన్న కొందరు వ్యక్తుల చరిత్ర ప్రపంచ చరిత్ర అని, స్వామి వివేకానంద భారతీయ యువతకు ఆదర్శం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తిని, జాతీయ భావాన్ని, జాతీయ సమైక్యతను పెంపొందించడమే ధ్యేయంగా కలిగిన ఏకైక ఉపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆపస్ ఒకటేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా మీడియా ఇన్చార్జి వెంకటేశ్వర్లు, జిల్లా సహాధ్యక్షులు నాగేంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర, బాలాజీ,శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు కవిత, జిల్లా కార్యదర్శి కృష్ణవేణ, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు రాజా, మనోహర్, నాగరాజు రాంప్రసాద్ నాగరాజ ఆచారి, రాచ రాయుడు, చంద్రశేఖర్, శ్రీధర్, దూలవారిపల్లె శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి పండుగ సందర్భంగా గుండ్లపాడు లో పురగిరి క్షత్రియ క్రికెట్ టోర్నమెంట్





జనసముద్రం న్యూస్, వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లా, జనవరి 12.

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం లోని గుండ్లపాడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా పురగిరి క్షత్రియ క్రికెట్ టోర్నమెంటు ఏర్పాటు చేయడమైనది. ఈ క్రికెట్ టోర్నమెంట్ కు మొదటి బహుమతి తోట చంద్రయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు తోట వీరాంజనేయులు, రెండవ బహుమతి సాని రోశమ్మ జ్ఞాపకార్థం చింతా బాలాజీ అండ్ సన్నీ, మూడవ బహుమతి తోట చిన్న మల్లయ్య జ్ఞాపకార్థం కుమారులు తోట చిన్న వెంకటేశ్వర్లు స్పాన్సర్ చేయనున్నారు. అలాగే బెస్ట్ బౌలర్ ప్రైస్ స్పాన్సర్ మారుతి అగర్వాల్ ఏజెన్సీస్ సాని బ్రహ్మయ్య, బెస్ట్ బ్యాట్స్మెన్ ప్రైజ్ స్పాన్సర్ ధనలక్ష్మి నర్సరీ (గోపతి రామస్వామి) అందించనున్నారు. టోర్నమెంట్ ఆర్గనైజర్ గా జై శెట్టి వెంకయ్య వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా తోట వీరాంజనేయులు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



## వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్

జనసముద్రం న్యూస్ జనవరి 11 ( పామిడి ) గుంతకల్లు పట్టణం లోని గౌస్ భాషా ప్రత్యేక ఆహ్వానం మేరకు వారి ఇంటి నందు వివాహ మహోత్సవ కార్యక్రమనికి గుంతకల్లు మాజీ శాసనసభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ ముఖ్య అతిథిగా గుంతకల్లు మండల కేంద్రంలో ఉన్న మహేంద్ర కళ్యాణ మండపం నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో తెదేపా శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## కారంపూడిలో బాలయ్య అభిమానుల సందడి

జనసముద్రంన్యూస్, జనవరి 12.

నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ చిత్రం ఆదివారం విడుదల సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని పల్నాడు ఐమాక్స్ థియేటర్ వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఇప్పటికే ఉదయం 4 గంటల బెనిఫిట్ షో ప్రదర్శించిన నేపథ్యంలో బాలకృష్ణ అభిమానులు థియేటర్ కు క్యూ కట్టారు. అనంతరం సినిమా హాల్ వద్ద బాలకృష్ణ అభిమానులు కేక్ కటింగ్ చేశారు. టపాసులు పేలుస్తూ అభిమానులు కేరింతలు కొట్టారు. సినిమా హాల్ వద్ద జై బాలయ్య, జై జై బాలయ్య అంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కారంపూడి పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ , టీడీపీ నాయకులు తండా మస్తాన్ జానీ , బాలు నాయక్ బొల్లినేని కోటేశ్వరావు, ఎస్.పీ .ఆర్ కృష్ణ, భవిరిశెట్టి పూర్ణచంద్రరావు , సినిమా హాల్ బాబు, కాసుల శంకర్, కిలారి పవన్, బొల్లినేని హరికృష్ణ , శివ బాలకృష్ణ , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాచర్లలో ఘనంగా జరిగిన స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు

### స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన గురజాల డిఎస్పి బి.ఎల్.ఎన్ జగదీష్.





జనసముద్రం న్యూస్ మాచర్ల జనవరి 12.స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని శ్రీరామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో స్థానిక ఆర్. అండ్ బి .బంగ్లా ఎదురుగా ఉన్న స్వామి వివేకానంద విగ్రహం దగ్గర స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురజాల డిఎస్పి బి.ఎల్.యన్ జగదీష్ ముందుగా, మెట్టు గోవింద రెడ్డి తో కలిసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి జగదీష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి రోజున నేషనల్ యూత్ డే గా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉన్నారు. యువతకు స్ఫూర్తిదాయకం స్వామి వివేకానంద, స్వామి వివేకానంద రచనలు చదివిన ఆయన ప్రసంగాలు విన్నా, నిద్రాణమైనటువంటి శక్తి మేల్కొని మెదడు, నరాలు , కండరాలు ను ఉత్తేజపరిసి లక్ష్యాలను చేరుస్తాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మానవసేవయే మాధవసేవ అన్న స్వామి వివేకానంద సూక్తిని అందరూ పాటించి ఆ మహానుభావులు కలలు కన్న, నవభారత నిర్మాణానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు గోవింద రెడ్డి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం వజ్ర సంకల్పం గల 100 మంది యువతీ యువకులను నాకు ఇవ్వండి ఈ ప్రపంచ చరిత్రను మార్చి వేస్తాను అన్న స్వామి వివేకానంద యొక్క మాటలు యువకులకు ఎంతో ఉత్తేజాన్నిస్తున్నాయని, ఇప్పటికి కూడా ఆ మహానుభావుడుని స్ఫూర్తిగా తీసుకొని ప్రపంచవ్యాప్తంగా కొన్ని లక్షల మంది యువత పనిచేస్తూ ఉందని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు. విద్యార్థి దశ నుంచే స్వామి వివేకానంద భావాలు అలవరుచుకోవాలని ఉద్దేశంతో శ్రీరామకృష్ణ సేవా సమితి వారు ప్రతి స్కూలు, ప్రతి కాలేజీలో కూడా స్వామి వివేకానంద సాహిత్యాన్ని అమలు చేసి, వారికి పరీక్షలు నిర్వహించి విద్యార్థి దశ నుంచే నైతిక, ఆధ్యాత్మి విలువలు పెంపొందించే విధంగా కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈరోజు నుంచి మన గురజాల డిఎస్పి బి. ఎల్ .ఎన్ జగదీష్ ని శ్రీ రామకృష్ణ సేవా సమితి గౌరవ సలహాదారుగా స్వీకరిస్తున్నామని భవిష్యత్తులో ఆయన ఏఎస్పీగా, ఎస్పీగా, ఐజిగా డీజీపీగా ఎన్ని ప్రమోషన్లు పొందినా కానీ శ్రీరామకృష్ణ సేవా సమితిని గుర్తుపెట్టుకుని ఆ స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని మమ్మల్ని ప్రోత్సహిస్తూనే ఉండాలని గోవింద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి సెక్రటరీ పోలిశెట్టి పుల్లారావు, ఉపాధ్యక్షులు గంద్రకోట శివశంకర్ ప్రసాద్, దగ్గుల కోటిరెడ్డి, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వర్ రెడ్డి, సంగీత ఉపాధ్యాయులు షేక్ చిన్న లాలు సాహెబ్, గాజుల నరసింహారావు, చంద్ర రావు, రామాంజి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులందరికీ అల్పాహారం అందజేశారు. అనంతరం పిఎం 9 న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్ను గురజాల డిఎస్పి బిఎల్ఎం జగదీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సమాజానికి పాత్రికేయులు చేస్తున్న కృషిని కొనియాడారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు




జనసముద్రంన్యూస్, దుర్గి, జనవరి 12. శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా ఈనెల 13వ తేదీన అనగా భోగి పండుగ రోజున సాయంత్రం 4 గం.లకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయం దగ్గర జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. కావున జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు, కూటమి నాయకులు, అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాచర్ల నియోజకవర్గ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



## జనసేన పార్టీ నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ఆవిష్కరణ పాల్గొన్న గంధం మల్లయ్య

జనసముద్రంన్యూస్, జనవరి 12, వెల్దుర్తి.

మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం ఎర్రబాలెం గ్రామంలో జనసేన పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వెల్దుర్తి మండల అధ్యక్షుడు గంధం మల్లయ్య , ఎర్రబాలెం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు గోనుగుంట్ల మల్లయ్య, జనసైనికులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

మెదక్ జిల్లా, చిన్నశంకరంపేట మండలం, జనసముద్రం న్యూస్, జనవరి 12 : చిన్నశంకరంపేట మండలం చందాపూర్ గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారులకు బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు పోతరాజు రాజు ఆదివారం క్రీడా దుస్తులు అందించారు. క్రీడలు ఆడటం ద్వారా మానసికోల్లసంతో పాటు శరీరం దృఢంగా ఉంటుందని అన్నారు.



## నియోజకవర్గ ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, జనవరి 12.పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నియోజకవర్గ ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ మొదటి రోజైన భోగి పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.



## సయ్యద్ జాఫర్(గోల్డ్ మర్చంట్) గారి కుమార్తె నిఖా వేడుకలో పాల్గొన్న రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి – జనసముద్రం డైలీ న్యూస్ జనవరి,12 రాయచోటి పట్టణం రాజధాని కల్యాణ మండపం అన్నమయ్య జిల్లా12:01:2025 ఆదివారం మధ్యాహ్నం రాయచోటి పట్టణం రాజధాని కల్యాణ మండపంలో జరిగిన రాయచోటి పట్టణం బట్టువీధి వాస్తవ్యులు సయ్యద్ జాఫర్(గోల్డ్ మర్చంట్) గారి కుమార్తె నూర్ –ఏ –అయిన్ Weds షేక్ ఇలియాస్ గార్ల నిఖా వేడుకల్లో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు గారు హాజరై వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆస్ట్రేలియా నివాసులు ఆంధ్రాలో అన్నదానం నితేష్ రామిరెడ్డి, మాధురి, చిన్నారి ప్రాప్తిని



ఉమ్మడి కడప జిల్లా జన సముద్రం న్యూస్ జనవరి 12

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం ఎగవ సిద్ధవరం వాస్తవ్యులు సూరే. శోభారాణి, కీర్తిశేషులు సూర్య రామిరెడ్డి (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రధాన అధికారి) కీర్తిశేషులు సూర్య. రామిరెడ్డి, వారి జ్ఞాపకార్థం వారి తనయులు ఆస్ట్రేలియా నివాసులు తనయుడు, సూరే. నితేష్ రామిరెడ్డి, కోడలు, సురే .మాధురి, మనవరాలు సూరే .ప్రాప్తిని, మరియు కీర్తిశేషులు సూరే .రామిరెడ్డి సతీమణి ధర్మపత్ని సూరే .శోభారాణి 12-01-2025 న గొప్ప అన్నదానం జరిపించారు . అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం 12:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు కొనసాగింది జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ %a% డైరెక్టర్ , మేనేజర్ , గౌరవాధ్యక్షులు, ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఇలాగే మకర సంక్రాంతి సందర్భంగా అన్నదానం చేయదలచిన దాతలు మరియు వస్త్ర దానం చేయదలచిన దాతలు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి స్వయంగా సందర్శించి అందించగలరని ప్రత్యేక ప్రకటన ద్వారా తెలిపారు . 9703105755, 9440883354, 9030068619,7382868619,8501005384,7893603901,8096480915,7386101853.




## మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనసముద్రం న్యూస్ జనవరి 12:- రాయచోటి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి మున్సిపల్ కార్యాలయానికి ఐసిఐసిఐ బ్యాంకు వారు డొనేట్ చేసిన 5 ఎలక్ట్రిక్ ఆటోలను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గతంలో రాయచోటి మునిసిపాలిటీ అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీలోని ప్రతి వీధికి ఆటోలను పంపి చెత్త సేకరించి పట్టణాన్ని చెత్తరహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. రాయచోటి పట్టణంలోని ఐసిఐసిఐ బ్యాంక్ వారు 48 లక్షల రూపాయలు విలువచేసే ఐదు ఎలక్ట్రిక్ ఆటోలను మున్సిపాలిటీ అభివృద్ధికి డొనేట్ చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. రాబోయే రోజులలో రాయచోటి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఐసిఐ బ్యాంకు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ముఖ్య విన్నపం



జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 12. ది 10/01/ 2025 శుక్రవారం రోజు నుండి మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం, జనసేన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా, పునః ప్రారంభించడం జరిగినది. కావున పార్టీ కార్యకర్తలు, నాయకులు తమకు ఏ విధమైన సమాచారము కానీ, సలహాలు కానీ చర్చించుకునే విధంగా, వీలు కల్పించి పార్టీ కార్యకలాపాలలో చాకచక్యంగా వ్యవహరించే విధంగా, పునః పరిశీలన చేసుకొని ముందుకు వెళ్లడానికి, జనసేన పార్టీ కార్యకర్తలు అందరూ ఏకమై పార్టీ ఆఫీసులో కలుసుకోనే విధంగా, మాచర్ల నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలకు, ఇన్చార్జిలకు, జన సైనికులకు, వీర మహిళలకు తెలియజేయడమైనది. జనసేన పార్టీ ఆఫీసులో సంప్రదించు వేళలు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నాయకులు అందుబాటులో ఉండెదరు. కావున జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరనిమాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం తెలిపింది.

## సంక్రాంతి ప్రజల జీవితాలలో కొత్త కాంతులు నింపాలి

### - శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి.



రాయచోటి - జనసముద్రం న్యూస్ జనవరి,12 తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి నిలుస్తుందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గాలివీడు ఘటనలో వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు ఎటువంటి తప్పు చేయకున్నా కానీ అక్రమ కేసులు బనాయించారన్నారు. ఈ కేసులో తొమ్మిది మంది జైల్లోనే ఉన్నారని,వారు పండుగ పూట కుటుంబానికి దూరంగా ఉండడం బాధాకరమన్నారు. వారికి త్వరగా బెయిల్ రావాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు. సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాలలో కొత్త కాంతులు నింపాలని ఆకాంక్షించారు. సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి నిలుస్తుందన్నారు. తెలుగు లోగిళ్లు శుభాలకు, సుఖ సంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా గత జగన్ ప్రభుత్వం కృషి చేసిందని,అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించిందని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఎనిమిది మాసాలవుతున్నా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అందివ్వక పోవడంతో ప్రజల చేతిలో డబ్బులు లేక సంక్రాంతి సందడిగా లేదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు, వంట నూనెలు విపరీతంగా పెరగడంతో ప్రజలకు పండుగ భారంగా మారిందన్నారు. నియోజక వర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.



## జన్మదిన వేడుకలలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

సంబేపల్లి, జనసముద్రం న్యూస్ జనవరి 12:-రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం సంబేపల్లి మండలం, మోటకట్ల గ్రామంలో చిన్నారి జాగృతి నాయుడు జన్మదిన వేడుకలలో పాల్గొని ఆమెను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి మోటోకట్ల గ్రామ ప్రజలు పూలమాలతో గాన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

మెదక్ జిల్లా, చిన్నశంకరంపేట మండలం, జనసముద్రం న్యూస్:

స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని చిన్నశంకరంపేట మండలం మిర్జాపల్లి గ్రామంలో ఆదివారం ఎస్సై నారాయణగౌడ్ స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.



## పశువుల షెడ్లను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనసముద్రం న్యూస్ జనవరి 12:-రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రద్ రెడ్డి ఆదివారం రాయచోటి మండల పరిధిలోని గుంతిమడుగు గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన మూడు పశువుల షెడ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమం కోసం పశువుల షెడ్లను మంజూరు చేయడం జరిగిందని పాడి రైతులు పశువుల షెడ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కువమంది పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని పాడి పరిశ్రమ అభివృద్ధికి పశుసంవర్ధక శాఖ అధికారులు బాగా పనిచేయాలన్నారు. పశువుల షెడ్లు నిర్మించడం వల్ల ఎండాకాలం,వానాకాలంలో పశువుల సంరక్షణకు ఈ షెడ్లు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు.

## ఆత్మీయ పలకరింపుల నడుమ పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలు.




జన సముద్రం న్యూస్, పినపాక, జనవరి 12.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండలంలోని ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గత 50 ఏళ్లలో ఆ పాఠశాలలో విద్యనభ్యసించి, హాజరైన వారికి పూర్వ విద్యార్థుల కార్య నిర్వాహక కమిటీ మర్యాదలు చేశారు. వచ్చినవారు ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుని అలనాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ ఎస్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అత్యున్నత సర్వీసుల్లో సేవలందిస్తున్న ఐఆర్ఎస్ లు రాయ వెంకటేశ్వర్ రెడ్డి, కంది ప్రవీణ్, జడ్పీ సీఈఓ గా విధులు నిర్వహిస్తున్న హరిహరనాథ్, ఎన్నారైలుగా స్థిరపడ్డ కంది విశ్వ భరత్ లతో పాటు, పలువురు వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, న్యాయవాదులుగా, వ్యాపార వేత్తలు, ప్రజా ప్రతినిధులుగా ఈ పాఠశాల నుంచి చదువుకుని మంచి ప్రయోజకులుగా తయారయ్యారన్నారు. అనంతరం ఐ ఆర్ ఎస్ లు రాయ వెంకటేశ్వర్ రెడ్డి, కంది ప్రవీణ్ లు మాట్లాడారు. ఈ పాఠశాల నుంచి ఎంతో మంది విద్యావంతులు అత్యున్నత స్థాయిలో ఉన్నారని, భవిష్యత్తులో భవిష్యత్తులో ఇంకా ఎందరో విద్యావంతులు తయారు కావాలనే సదాశయం తో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలకు శాశ్వత క్రీడా మైదానాన్ని కూడా కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి సుమారు 5000 మంది హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు.

## క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం : ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



జన సముద్రం న్యూస్, పినపాక, జనవరి 12.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం, సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ,ముద్దులగూడెంలో కే బి ఎస్ సహకారంతో నిర్వహించిన క్రికెట్, వాలీబాల్, మరియు ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసి క్రికెట్ ఫైనల్ లో గెలుపొందిన బయ్యారం టీం కి 20,000, ద్వితీయ స్థానం మద్దులగూడెం టీం కి 10,000 వేలు, వాలీబాల్ మొదటి స్థానం పాండురంగాపురం 20,000 వేలు, ద్వితీయ స్థానం బయ్యారం 10,000, తృతీయ స్థానం మద్దులగూడెం 5000, తదుపరి నిర్వహించిన ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలు కుమారి 5000, వైష్ణవి 3,000, శ్రీదేవి 2,000, మౌనిక 1,000 రూపాయల నగదు బహుమతులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా క్రీడా ,ముగ్గుల, వాలీబాల్ పోటీ విజేతలకు అందించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే పాయంని శాలువాతో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రీడాకారులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంత ఘనంగా ఎటువంటి ఇబ్బందులు, గొడవలు లేకుండా క్రీడలను నిర్వహించిన నిర్వహణ కమిటీ వారిని అభినందించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులకు అండగా ఉంటుందని యువత చెడు మార్గంలో పోకుండా విద్య మరియు క్రీడల్లో ఆసక్తి చూపాలని క్రీడలు ఆడడం వలన ఆరోగ్యం మరియు మానసిక ఉల్లాసము కలుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి బయ్యారం ఎస్సై రాజకుమార్ ,పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథ ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పామిడి లో "డాకు మహారాజ్" చిత్రం విడుదల సందర్భంగా అభిమానుల సంబరాలు

జనసముద్రం న్యూస్ జనవరి 12 ( పామిడి )

సంక్రాంతి పండుగ సందర్భంగా బాలకృష్ణ నటించిన 'డాకు మహారాజ్ చిత్రం విడుదల సందర్భంగా అనంతపురం జిల్లా పామిడి పట్టణం లో ఉన్న హనుమాన్ టాకీస్ లో బాలయ్య అభిమానులు థియేటర్ల వద్ద కేక్ కట్ చేసి సందడి చేస్తున్నారు. అనంతరం అభిమానులు జై బాలయ్య అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో బాలయ్య అభిమానులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కంటి ఆపరేషన్ జరిగిన వారిని పరిశీలించిన వైద్యులు.

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి)

ఇటీవల జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ డివిజన్లోని పలు గ్రామాలలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించుకున్న వ్యక్తులను ఆదివారం శంకర కంటి ఆసుపత్రి వైద్యులు గ్రామాలు తిరిగి ఆపరేషన్ చేయించుకున్న వారిని పరిశీలించారు. హుజురాబాద్ మండలంలోని రాంపూర్, కాట్రపల్లి, పెద్ద పాపయ్యపల్లి, కందుగుల, రంగాపూర్ గ్రామాలతో పాటు మెట్టుపల్లి ఎరుకల గూడెం గ్రామాలలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న 400 మంది ఇండ్లకు వెళ్లి ఆపరేషన్ చేయించుకున్న తర్వాత వారి పరిస్థితుల గురించి పరీక్షించారు. ఆపరేషన్ చేయించుకున్న తర్వాత చూపు ఎలా ఉంది ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని హైదరాబాదు శంకర కంటి ఆసుపత్రి వైద్యులు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జైపాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గుడిపాటి సరిత ఇమ్మడి దయాకర్ తదితరులు ఉన్నారు




## ఖాజాపూర్ తండాలో స్వామి వివేకానంద జయంతి

నసముద్రం న్యూస్ చిన్న శంకరంపెట మండలం మెదక్ జిల్లా జనవరి 12 సానీక్ష ఫౌండేషన్ మరియు నెహ్రు యువ కేంద్రం సౌజన్యం తొ జాతీయ యువజన దినోత్సవాన్ని (స్వామి వివేకానంద జయంతి) ఖాజాపూర్ తండా, చిన్న శంకరంపేట్ మండలం లొ యువతి యువకులకు ఆటల పోటీలు, డాన్స్ పోటీలు నిర్వహించి గెలుపొందిన సాయి కృష్ణా హైదరాబాద్ రామకృష్ణ మఠం వారి సహకారం తొ విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత సందేశం అలానే అట, పాటల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి స్వామి వివేకానంద మోటివేషనల్ కొటేషన్ లు అందించి అభినందనలు తెలియజేశారు ఇ కార్యక్రమం లొ సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు డి శివ, మోతిలాల్, రోహిత్, బిందు తదితరులు పాల్గొన్నారు



## భీమారం పోలీసుల ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమం

జన సముద్రం న్యూస్ భీమారం : రామగుండం సిపి, ఎం .శ్రీనివాస్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ పర్యవేక్షణలో జైపూర్ ఏసీపీ వేంకటేశ్వర్లు,సిఐ వేణుచందర్ ల సూచనల మేరకు పల్లె నిద్ర కార్యక్రమం ను, భీమారం మండలం గోత్రలగూడెం గ్రామం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్వేత గ్రామం లోని ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రస్తుత సమాజంలో జరుగు నేరాలపై పూర్తి అవగాహనను కల్పించి చైతన్య పరచడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ట్రాఫిక్ రూల్స్,రోడ్ సేఫ్టీ,మహిళల పై జరుగు నేరాలు,బాల్య వివాహాలు,100నెంబర్ ప్రాముఖ్యత చెప్పడం జరిగినది. ఎవరు కూడా ఈ యొక్క సైబర్ నేరాలకు బాధితులు కావద్దని చెప్పి సైబర్ నేరాలు జరిగే పద్ధతుల గురించి జరిగే మోసాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టబుల్ మల్లయ్య,హెూంగార్డు సదశివ్, లస్మయ్య మరియ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



చొప్పదండి(జనసముద్రం న్యూస్):సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాలలో ప్రవేశాలను కోరుతూ గురుకుల సొసైటీ రూపొందించిన వాల్ పోస్టర్ ను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాలలో రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో ప్రవేశాల కోసం అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలను బలోపేతం చేసిందని అన్నారు గత ప్రభుత్వం గురుకులాలను నిర్లక్ష్యం చేసిందని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని తెలిపారు నియోజకవర్గంలోని అర్హతకలిగిన విద్యార్థులు తప్పకుండా ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు అయిదవతరగతి నుండి 9వ తరగతి వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు ఐదవ తరగతిలో 80 సీట్లు ఉంటాయని ఆరు నుండి తొమ్మిది తరగతుల వరకు ఖాళీలను భర్తీ చేస్తారని అన్నారు మీసేవ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో చొప్పదండి బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపల్ స్వాతి సైనిక్ గురుకులపాఠశాల ప్రిన్సిపల్ కాళహస్తి గురుకుల సిబ్బంది శ్రావణి పాల్గొన్నారు



## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు.

జన సముద్రం న్యూస్ ,బూర్గంపాడు, జనవరి 12. సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సీతామహాలక్ష్మి లు తెలిపారు, ఆదివారం బూర్గంపాడు మండలం, సుందరయ్య నగర్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఐద్వా మండల కార్యదర్శి పాపినేని సరోజన, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు ఎస్ కే అబీద ల అద్యక్షతన జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ గెలుపు ,ఓటములను లెక్కచేయకుండా క్రీడా పోటీల్లో పాల్గొన్న వారికి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు,ముగ్గుల పోటీల విజేతలకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకురాలు మాదవీలత, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, ఐద్వా జిల్లా నాయకురాలు లీలావతి,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి గౌతమి, నాగలక్ష్మి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాపినేని సరోజన,ఎస్ కే అబీద,బోరశాల లక్ష్మి,కౌలూరి నాగమణి,కనకం వెంకటేశ్వర్లు, ఎస్ డి హుస్సేన్,పి.చందర్ రావు,కమటం మరియమ్మ,బొల్లకొండ వీరభద్రం, మల్లి క్రిష్ణ,ఎస్ కే సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## దశ దిన కర్మలకు హాజరై ఆర్థిక సాయం అందచేసిన కమిటీ

జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం జనవరి 12 గంగారం మండల కేంద్రంలోని బుర్కా వారి గుంపు కు చెందిన ముడిగ వీరాస్వామి వృత్తి రీత్యా ఫారెస్ట్ స్ట్రైకింగ్ ఉద్యోగి ఇతను గత పది రోజుల క్రితం అనారోగ్యం పాలాయి మరణించాడు ఇతనికి భార్య.ముగ్గురు కూతుర్లు.తల్లి ఉంది వీరాస్వామి మరణించడం తో ఆ కుటుంబం రోడ్డున పడ్డారు కాగా గంగారం గ్రాడ్యుయేట్ అండ్ ఎంప్లాయీస్ కమిటీ వారు వీరాస్వామి కుటుంబానికి తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందించాలనే ఉదేశంతో దాదాపు 35 మంది కమిటీ సభ్యులు 11616/ రూపాయల నగదు ను వీరాస్వామి కూతురు పేరు మీద పోస్టాఫీసు లో డిపాసిట్ చేసి బొండ్ ను అందించే విధంగా ఈ రోజు వీరాస్వామి దశ దిన కర్మలకు హాజరై నివాళులు అర్పించడం జరిగింది.కమిటీ సభ్యులు ఆ అమ్మాయి ప్రూఫ్స్ తీస్కొని డి పాజిట్ బాండ్ ను అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ అండ్ ఎంప్లాయీస్ కమిటీ నుండి గౌరవ అధ్యక్షులు మొలకం వీరాస్వామి అధ్యక్షులు జేజ్జరీ రాము ప్రచార కమిటీ సభ్యులు మెంతినీ సురేష్ ఎదళ్లపెల్లి శంకర్.ఎంప్లాయిస్ బుర్కా యాకయ్య .పెనాకా రామయ్య.జెజ్జరి ప్రభాకర్.సిద్ధబోయినా సాంబయ్య.చుంచు నాగేష్.జేజ్జరీ లక్ష్మి నర్సు ఆనందు.రణధీర్.సతీష్.ప్రకాష్.తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ టికెట్ బీసీలకే ఇవ్వాలి

**ఎన్నికల కోసమే పట్టభద్రుల మీద కపటప్రేమ**

**ఇన్ని రోజులు గుర్తుకు లేని ప్రజాసేవ ఎలక్షన్ కోసమేనా**

**విద్యని వ్యాపారం చేసిన వారి ఓటమే లక్ష్యంగా పని చేస్తాం**

**అలాంటి వారి ఓటమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గం తిరిగి పట్టభద్రులకి చేప్తాము**


**పట్టభద్రులని పైసలతో కొనలేరు**

**యూనివర్సిటీ కోసమే ఎమ్మెల్సీ**

**బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్**



(జనసముద్రం కరీంనగర్ ప్రతినిధి జనవరి 12) కొంతమంది ఎమ్మెల్సీ అభ్యర్థులు ఇప్పటి వరకు విద్యార్థులను అధిక ఫీజుల కోసం వేధించి ఇప్పుడు ప్రజా సేవ అంటూ ముందుకు వస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భంగపాటు తప్పదు అని పంజాల రేవంత్ అన్నారు..ఎప్పుడు లేని విధంగా ఈరోజు ప్రజాసేవ గుర్తుకు వచ్చినట్టు హడావుడి చేస్తూ పట్టభద్రులను బుట్టలో వేసుకోవాలనే ప్రయత్నం చేస్తున్న అభ్యర్థులకు తగిన బుద్ధి చెప్పడానికి పట్టభద్ర ఓటర్లు సిద్ధంగా ఉన్నారని అన్నారు.వారి విద్యాసంస్థలో చదివిన విద్యార్థులతోనే ఓటమి రుచి చూపిస్తాం.ఈరోజు పట్టభద్ర ఎమ్మెల్సీ గా ఎన్నికై నిరుద్యోగుల పట్ల పోరాటం చేస్తాం అనే నాయకులు గతంలో ఎవరికీ ప్రజసేవ చేసారో చెప్పాలి ఏ రోజు కూడా ఏ ఒకరికి ప్రజా సేవ చేయని వాళ్ళు ఎమ్మెల్సీ కోసం అన్ని నియోజవర్గల్లో హడావిడి ఇపుడు చేస్తున్నారు.గత 10 సంవత్సరాల్లో ఏ ఒకరికి సహాయం చేయని వాళ్ళు పదవి కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేయడం దేనికి సాంకేతఓమో సమాధానం చెప్పాలిఅసాధ్యం కానీ హామీలు ఇచ్చి పట్టభద్రులను మభ్యపెడుతున్నారని దీనిని పట్టభద్రుల నమ్మే స్థితిలో లేరు అని అన్నారు..వారి విద్యాసంస్థల్లో విద్యార్థుల నుండి అక్రమంగా వేలాది రూపాయలు అడ్మిషన్ ఫీజులుగా వసూలు చేస్తూ మరియు ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల ను ఆర్థిక దోపిడి చేస్తూ ఈరోజు వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రజా సేవ చేస్తున్నానని ప్రజా సేవ కోసం వస్తున్నాను అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.ఎన్నికల ముందు ప్రజా సేవ పేరుతో హడావుడి చేస్తున్న వారు కాకుండా నిరుద్యోగుల నుండి వచ్చే అభ్యర్థులను ఎన్నుకోవాలి అని రేవంత్ అన్నారు



## నేడు గోదా రంగనాధుల కళ్యాణోత్సవం

జనసముద్రం న్యూస్ కోహెడ జనవరి 12 (కోహెడ ప్రసాదరావు) సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి మరియు శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి హరిహర క్షేత్రం లో సోమవారం రోజున గోదాదేవి రంగనాథల కళ్యాణోత్సవం జరగనున్నట్లు అర్చక నిర్వహకులు డా.కోహెడ ప్రసాదరావు శర్మ తెలిపారు. ప్రతి సంవత్సరం ధనుర్మాసము ప్రారంభం నుండి ఆలయములో కలశస్థాపన చేసి తిరుప్పావై పాశుర పఠనం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాల్ని డిసెంబర్ 16న ప్రారంభించినట్లు తెలిపారు. నిత్యం వేకువజామనే పూజా కార్యక్రమాలతో నెల రోజులపాటు స్వామి వారి ఆలయంలో తిరుప్పావై పాశుర పారాయణము జరిపిన తర్వాత భోగి పండుగ రోజు గోదాదేవి రంగనాథల కళ్యాణాన్ని నిర్వహించడం ఆనవాయితీ అని తెలిపారు. దీనిలో భాగంగా సోమవారం భోగి పండుగ పురస్కరించుకొని స్వామివారి ఆలయంలో శ్రీ గోదా రంగనాథుల కళ్యాణం ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. వివాహము కానీ అమ్మాయిలు ఈ కళ్యాణోత్సవంలో పాల్గొంటే సంవత్సరములుగా చక్కటి వరుడు లభించి త్వరగా వివాహం జరిగి తీరుతుందని ఇక్కడి భక్తుల ప్రగాఢ విశ్వాసం. అలాగే సంతానం లేని వారికి సంతాన సౌఖ్యము, విద్యా వ్యాపారాలలో అభివృద్ధి వంటి అనేక కోరికలను తీర్చే ఇలవేల్పుగా ఈ గోదా రంగనాథలను కొలవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. సోమవారం జరిగే శ్రీ గోదా రంగనాథ కళ్యాణం ఉత్సవంలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అర్చక నిర్వహకులు డా.కోహెడ ప్రసాదరావు శర్మ కోరారు

# ఘనంగా పాఠశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు

**ఆకట్టు కున్నా విద్యార్థుల ప్రదర్శనలు**

**ఉన్నత స్థాయికి ఎదిగిన పూర్వ విద్యార్థులకు సన్మానం**





జనసముద్రం న్యూస్ కోహెడ జనవరి 12: (కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం స్టేజి వద్దనున్న సెంట్ విన్సెంట్ పల్లోటి ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు వేడుకలు శనివారం సాయం వేళలలో ఘనంగాను వైభవంగాను నిర్వహించారు. 2000 సంవత్సరములో ఐదుగురు విద్యార్థులతో ప్రారంభించిన ఈ పాఠశాల అంచలంచలుగా అభివృద్ధి చెందతో నేడు 14వందల మంది విద్యార్థులతో తమ మిషనరీ సంస్థలలోనే అగ్రస్థానంలో ఉందని మిషనరీ సంస్థల బాధ్యులు, బిషప్ ఆఫ్ వరంగల్ ఉడుమల బాల అన్నారు. అన్ని దానాలలో కెల్లా విద్యా దానం అత్యంత ముఖ్యమైనదని ఆయన అన్నారు. తమ మిషనరీ సంస్థలు పాఠశాలల ద్వారా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దే అవకాశం దక్కిందని హర్షం కనపరిచారు. మాజీ ఆఫ్ కాప్ చైర్మన్ దేవిశెట్టి శ్రీనివాసరావు ప్రత్యేక కృషితో ఈ పాఠశాలను రేగులపల్లి శనిగరం సరిహద్దుల్లో ఏర్పాటుచేసి గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమాన్ని అందుబాటులోకి తెచ్చాయమని ఆయన అన్నారు. ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులచే దేశములోని వివిధ ప్రాంతాలకు చెందిన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా నృత్యంలను ప్రదర్శించారు. అస్సాం, కేరళ, బెంగాలీ, తెలంగాణ సంప్రదాయాలకు అలవాలమైన పలు నృత్యాలను చిన్నారులు ప్రదర్శించడం పట్ల హర్షం కనబరిచారు. సుమారు గంట సమయంలో రామాయణ గాథను కండ్లకు కట్టినట్టుగా, జనాన్ని మైమరిపించే విధముగా ఆధ్యాత్మికత భావాన్ని పెంపొందిస్తూ ప్రదర్శించడం ఆకర్షించింది. అలాగే ఈ పాఠశాలలో చదివి ప్రస్తుతం ఉన్నత చదువులు ఉద్యోగాలలో ఉన్న పూర్వపు విద్యార్థులను కళాశాల యాజమాన్యం సన్మానించింది. ఈ పాఠశాలలో చదివి ఉన్నత చదువుల్లో భాగంగా ఎం.బి.బి.ఎస్ విద్యనభ్యసించిన నవ్య, శివాని, అర్చన, కోహెడ చిన్మయి లతోపాటు ఏఈ ఉద్యోగం పొందిన పృథ్వీరాజ్ అలాగే కోర్టులో టైపిస్టుగా పనిచేస్తున్న మహిళా తో పాటు కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన ఒకరికి సన్మానం చేశారు.వీరిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని యాజమాన్యం విద్యార్థులను కోరింది. ఇంకా ఈ కార్యక్రమాల్లో వందలాదిమంది విద్యార్థులు తోపాటు తల్లిదండ్రులు, బెజ్జంకి మండల విద్యాశాఖ అధికారి మహతి లక్ష్మి పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ బీనా, ప్రిన్సిపల్ సిస్టర్ ఫ్యూలా, సిస్టర్ ప్రియా, సిస్టర్ సెలిన్, సిస్టర్ కవిత, ఉపాధ్యాయుడు నగేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఊరు విడిచిన ఊర పిచ్చుకలు

**కనుమరుగైన ఆత్మీయ నేస్తాలు**

**పల్లెల్లో వినిపించని కిచకిచలు**

**మనుగడకు శాపంగా మారిన టెక్నాలజీ.....**

**స్పందించకుంటే అంతరించిపోనున్న పక్షిజాతి...**

**( ఎర్ర పురుషోత్తం రిపోర్టర్):-**



మెదక్ జిల్లా ప్రతినిధి, జనవరి 12( జనసముద్రం న్యూస్ ):-

(సండే స్పెషల్)సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక పోకడలతో అంతరిస్తున్న పక్షిజాతులు ఊర పిచ్చుకలు. ఒకప్పుడు పల్లెలో కిచకిచమంటూ సందడి చేసిన ఈ చిరు పక్షులు ఇప్పుడు ఊర్లను విడిచి పోతున్నాయి.. ప్రతీ రైతు ఇంట్లో కాపురం ఉన్న ఈ పిచ్చుకలు నేటి తరం పిల్లలకు తెలియకపోవచ్చు. పిచ్చుకలు ఎక్కువగా ఉన్నాయంటే ఆ ఇల్లు పాడి పంటలతో తులతూగు తుందని భావించేవారు. పల్లెలు సైతం ఆధునిక పోకడలతో పట్టణాలతో పోటీ పడుతూ కాంక్రీట్ జంగిల్లుగా మారుతుండటంతో పిచ్చుకలకు నిలువ నీడ లేక దారి తప్పుతున్నాయి.ఊరు విడిచిన ఊర పిచ్చుకలు..కనుమరుగైన ఆత్మీయ నేస్తాలు..పల్లెల్లో వినిపించని కిచకిచలు..మనుగడకు శాపంగా మారిన టెక్నాలజీ..స్పందించకుంటే అంతరించిపోనున్న పక్షిజాతి..శతాబ్దాల పాటు మనుషుల మధ్య తిరుగా డిన పీచ్చుకలు నేడు అంతరించిపోతున్న పక్షిజాతుల జాబితాలో రేరిపోయాయి. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా వెలుస్తున్న కాంక్రీట్ కట్టడాల కారణంగా పిచ్చుకల ఆవాసాలు చేదిరి పోతున్నాయి. ఇంటి చూర్లకు వరి కంకులు కట్టేవారు లేరు. ఇండ్ల ముందు గింజలు చల్లేవారు లేరు. ఎక్కడ ఎండుగులు, ధాన్యం, అరబో తులు లేవు. కళ్ళం నుంచి నేరుగా ధాన్యం మిల్లులకే తప్ప ధాన్యం ఇండ్లకు రావడం లేదు. దీంతో జనావాసాల్లో పిచ్చుకలు ఆహార సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఒకప్పుడు పల్లెల్లో గుడిసెలు మహా అయితే పెంకుటిల్లు ఉండేవి. వాటి చుట్టూ పెద్ద సంఖ్యలో చెట్లు సరే సరి. ప్రతి గ్రామం అడవిలో భాగంగా ఉన్నట్టుగా అంతా సహజంగా ఉండేదంటే అతిశీ యోక్తికాదు. ముఖ్యంగా ఊర పిచ్చుకలు ఇంటి చూరులు, చేద బావులలోని దిగుడు మెట్లలో గూళ్లు కట్టుకొని రైతు కుటుం బాలు ఇంటి సూరులకు వరి, జొన్న కంతులు కడితే వాటిని పొడిచి పొడిచి తినేవి. అప్పట్లో ఏ ధాన్యం వచ్చిన ఇండ్ల ముందు రోజుల తరబడి అరబోస్ ఉండేవారు. ఆ కాలమంతా పిచ్చుకలకు పండుగే. తెల్లారి నుంచి మొదలు పొద్దు గూట్లోపడే వరకు ఇంట్లో బయట పిచ్చుకల సందడే. ప్రస్తుతం పెంకుటిళ్ల స్థానంలో దాబాలు వెలుస్తున్నాయి.. ఇండ్ల నదుమ చెట్లు పెంచేవారు లేకుండా పోయారు. చేదబావుల స్థానంలోబోర్లు వేస్తున్నారు.పిచ్చుకలది విభిన్న జీవితం..పిచ్చుకలు శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతి రూపాలు



సదా జంటగా ఉంటాయి. ఎప్పటికీ జత వీడవు. తమ స్థాయికి మించి కష్టపడి గూడు నిర్మిస్తాయి. గిజిగాడి గూళ్లయితే అద్భుత ఇంజనీరింగ్ పరిజ్ఞానా నికి మచ్చుతునక. తుమ్మ వాటి చెట్లకు ఒక్కో పోచను అల్లుతూ గూడును నిర్మించే తీరు అనన్య సామాన్యం ఆడపిచ్చుక గుడ్లు పెడితే ఆహార సేకరణ బాధ్యతగా మగ పిచ్చుక చూసుకుంటుంది. 11 నుంచి 14 రోజుల తర్వాత పొదిగిన గుడ్లలోంచి పిల్లలు బయటకు వస్తాయి. ఈరేడియేషన్ ప్రభావంతో...ధాన్యపు గింజలను ఆహారంగా తీసుకునే పిచ్చుకలు జీవవైవిధ్యంలో పర్యా వరణ పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తాయి. ఆధునిక యాంత్రీకరణ పేరిట మానవాళి సాగిస్తున్న పర్యావరణ విధ్వంసం తద్వారా తలెత్తుతున్న కాలుష్యాన్ని తట్టుకోలేక చిన్నారి పిచ్చుకలు ప్రాణాలు కోల్పోతు న్నాయి. విచ్చలవిడిగా వెలుస్తున్న సెల్ టవర్ల నుంచి వెలువడుతున్న రేడియేషన్ కారణంగా పక్షుల్లో సంతానోత్పత్తి తగ్గిపో తుంది. పతంగులు ఎగర వేసేందుకు ఉప యోగించే చైనా మాంజ పిచ్చుకల పాలిట మరణ శాసనంలా మారుతుంది. 2012లోహైదరాబాద్ కేంద్రంగా జరిగిన ప్రపంచ జీవ వైవిధ్య సదస్సులు ప్రపంచవ్యాప్తంగా సుమారు 26 రకాల పిచ్చుకలు ఉన్నట్లు పక్షిప్రేమికులు పర్యావరణ వేత్తలు నివేదిక సమర్పించారు. వీటిలో 90శాతం జాతులు అంతరించే ప్రమాదం ఎదుర్కొంటున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు.పొలాల్లోనూ ఇదే పరిస్థితి.. జనవాసాలను అనుకొని పొలాలు చేను చిలకల్లో లెక్కలేవన్ని పిచ్చుక జా తులు ఉండేవి. వాటిలో గిజిగాళ్లు ప్రత్యే కమైనవి. ఇవి ప్రధానంగా తుమ్మ చెట్లకు పొడవాటి గూళ్లు కట్టుకొని నివసిస్తా యి. ప్రస్తుతం వీటి జాడలేదు. స్థాని కంగా రకరకాల పేర్లలో పిలుచుకునేసందర్భంగా తల్లులు పిల్లలకు ఆహారాన్ని తినిపించే తీరు మాతృత్వానికి ప్రతికగా ని లుస్తోంది. అలాంటి పిచ్చుకలను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.అనేక పిచ్చుకలు కనిపించకుండా పో తున్నాయి. పంటల్లో విచ్చలవిడి రసాయనాలు పురుగుల మందుల విని యోగం ఫలితంగా పచ్చి కందులు ధాన్యం పురుగులు విపరీతమైన వాటిని తింటున్న పిచ్చుకలు కాలాగర్భంలో కలిసిపోతున్నాయి.



## పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జనవరి 12

సంక్రాంతి పండుగ సందర్భంగామండలంలోని పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున మండల కేంద్రంలోని స్లేట్ హైస్కూల్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది.ఈ ముగ్గుల పోటీలలో దాదాపు 100 మంది మహిళలు పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేశారు.ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి పొనకల్ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి లావుడియా స్వప్న, ద్వితీయ బహుమతి జునుగురి శ్వేత, తృతీయ బహుమతి బండారు రవళి లు అందుకున్నారు. ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు కస్తూరి సతీష్, జక్కు శ్రీనివాస్,భూతం శ్రీనివాస్, నరేందుల గోపాల్, అరవింద్ ,శ్రీనివాస్,బబ్లూ తదితరులు పాల్గొన్నారు



## అభినవ ఇందిరా గాంధీ (ప్రియాంక గాంధీ) జన్మదిన వేడుకలు

**- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు**

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ జనవరి12:

మండల కేంద్రంలో మండల యూత్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు వాయినాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్(బక్కి)మాట్లాడుతూ త్యాగాలకు పుట్టినిల్లు దేశ స్వతంత్రం కోసం ప్రాణాలను పణంగా పెట్టినటువంటి నెహ్రు కుటుంబంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ కుమార్తె నాయనమ్మ రూపంలో పుట్టినటువంటి ధైర్యశాలి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ఎంపీ ప్రియాంక గాంధీ అని అన్నారు ఈ కార్యక్రమంలో.. యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి.మంద సుమన్ గౌడ్.మాజీ మండల అధ్యక్షులు సంతాజీ,గ్రామ అధ్యక్షులు శీలం అనిల్,సీనియర్ నాయకులు వెంకటేష్,రమేష్ బాబు, బొంకురి ఐలయ్య,సారయ్య,జగన్, యాదగిరి,సిద్దిపేట జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి దాట్ల ప్రవీణ్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు,శనిగరపు సాహు,పంజలా అభిలాష్,మండల యూత్ ఉప అధ్యక్షులు,భీంరాజ్,మాణికిరణ్,మాజీ మండల యూత్ అధ్యక్షులు హింగే శ్రీకాంత్,మంద సుమన్,వినయ్,వెంకట్, ప్రదీప్, కళ్యాణ్,నితిన్,రానప్రతాప్,రవి, సందీప్, ప్రశాంత్, చింటు,బలరాం,ప్రణయ్

# ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రతిపక్ష పార్టీ కార్యాలయం పై దాడులు చేయడమా..?

**బిఆర్ఎస్ ను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతోంది**

**భువనగిరి బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి పిరికిపందల చర్య**

**శాంతియుతంగా నిరసన చేపట్టిన మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల అరెస్టు అమానుషం**

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ జనవరి12: ఇందిరమ్మ రాజ్యం తెచ్చామంటూ నీతులు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీల కార్యాలయాల పైన దాడులకు తెగబడటం హేయమైన చర్య అని, యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పైన కాంగ్రెస్ గుండాలు దాడిని తిరిగి పందల చర్యగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఒక ప్రకటనలో అభివర్ణించారు.ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ అలవాటుగా మారిందని మండిపడ్డారు. ఇందిర రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గుండా రాజ్యం చలాయిస్తున్నారని దుయ్యబట్టారు.జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక,యూత్ కాంగ్రెస్ నాయకులను పంపి దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్యఅని అన్నారు.ఎన్నుకున్న ప్రజలతోపాటు,ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలపై, నాయకులపై,పార్టీ కార్యాలయాల పైన దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.పదేళ్లపాటు ప్రశాంతంగా కొనసాగిన తెలంగాణ రాష్ట్రం, ఈరోజు అరాచకాలకు చిరునామాగా మారిందని,దాడులు,గుండాగిరి తమ మార్కు పాలన అని కాంగ్రెస్ పార్టీ మరోసారి నిరూపించుకుంటుందన్నారు. మా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల జోలికి, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. వెంటనే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలతో పాటు, వారి వెనుక ఉన్న నలగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పాలన చేతకాక మీ అసమర్థతను ప్రశ్నిస్తే దాడులకు తెగబడతారా అని ప్రశ్నించారు.ఎన్ని దాడులు చేసినా కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిక్కచ్చిగా ప్రశ్నిస్తామని, ప్రజల్ని చైతన్యవంతులను చేస్తామని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అరాచక పాలనను అంతమొందించి గద్దె దించే వరకు అలుపెరగని పోరాటం చేస్తామని హెచ్చరించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలా శేఖర్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డిల అరెస్టులను తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్టులతో ప్రతిపక్ష పార్టీల గొంతును నోక్కలేరని విమర్శించారు.



## కరీంనగర్ కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం రసాభాస

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి) కరీంనగర్ కలెక్టరేట్లో సమీక్ష సమావేశం రసాభాసగా మారింది.ముఖ్యంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా.. ఏ పార్టీ అని నిలదీశారు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. దీంతో వాగ్వాదం చోటు చేసుకుంది. ఒకరిపై మరొకరు దాడి చేసుకునేందుకు యత్నించారు. ముగ్గురు మంత్రులు కలెక్టరేట్ లో ఉండగానే ఇద్దరూ ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడం గమనార్హం.

ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదంతో పాటు తోపులాట జరిగింది. దీంతో సమీక్షా సమావేశం రసాభాస గా మారింది. దీంతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు బయటికి తీసుకెళ్లారు. కేసీఆర్ నాయకత్వంలో గెలిచిన ఎమ్మెల్యే కేసీఆర్ ఎజెండాతో ఉండాలి. నువ్వు ఏది పడితే అది మాట్లాడితే ఎవ్వరు ఊరుకుంటారని నిలదీశారు కౌశిక్ రెడ్డి. రైతులకు రూ.15వేలు ఇవ్వాలని, వికలాంగులకు రూ.6వేలు, దళితులకు దళిత బంధు ఇవ్వాలని అడుగుతున్నామని మీడియాకు తెలిపారు కౌశిక్ రెడ్డి. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇచ్చే వరకు నిలదీస్తామన్నారు. కేసీఆర్ పెట్టిన బిక్షతో గెలిచి.. కాంగ్రెస్ తరుపున మాట్లాడితే ఊరుకోం అన్నారు. మొగోళ్లే అయితే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు కౌశిక్ రెడ్డి.

# నీ స్థాయి మరిచి సీఎంపై అనుచిత వాక్యాలుమాట్లాడితే ఊరుకోమ్ ఖబర్దార్

**నయీమ్ అనుచరులు బిఆర్ఎస్ పార్టీ లోనే ఉన్నారు..**

**బిఆర్ఎస్ శేఖర్ రెడ్డి హాయంలో 100 ఎకరాల వెంచర్ల లో అసైన్ భూమి కబ్జా చేశారు..**

**నయీమ్ ఆస్తులు భూములు ఎక్కడ పోయాయి...**



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధిభువనగిరి మీడియా సమావేశంలో శాసనసభ్యులు కుంభంఅనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..బీఆరెస్ జిల్లా అధ్యక్షుడు రామక్రిష్ణారెడ్డి తన స్థాయిని మరచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేశాడని కేసీఆర్ మెప్పుకోసం ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సబబు కాదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేసారు.కేసీఆర్ పట్ల భక్తి చాటుకోవడానికి కాంగ్రెస్ కార్యకర్తలని రెచ్చగొట్టారని స్థాయిని మించి మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని స్పష్టం చేసారు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి రామక్రిష్ణారెడ్డిని పక్కన కూర్చోని మాట్లాడించాడని ప్రజాస్వామ్యబద్దంగా మాట్లాడాలని అన్నారు .పార్టీ కనుమరుగవుతున్న నేపథ్యంలో కావాలని జనంలోకి వెళ్లడానికి ఇదో కుట్ర పన్నారని అన్నారు.యూత్ కాంగ్రెస్ నాయకులను గుండాలు అంటున్నారని అన్నారు ఎమ్మెల్యే ఓడిపోయాక కనుమరుగు అయ్యాడని,తాను అడ్డు పడకపోతే శేఖర్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉండే వాడని అన్నారు. బీఆరెస్ ఐదు సంవత్సరాల పాలనలో భువనగిరిలో నయీం ఆగడాలు జరిగాయని నయీం సంబందించిన ఆస్తులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. నయీం అనుచరులు చాలామమంది బీఆరెస్ పార్టీలోనే ఉన్నారని పైళ్ల శేఖర్ రెడ్డి 100ఎకరాల వెంచర్ చేశాడని అందులో అసైండ్ భూమి కూడ ఉందని కబ్జా చేశారని దీనిపై సర్వే పెట్టాలన్నారు. భువనగిరిలో ఒక్క ఇంచు భూమి కూడా కబ్జాకు గురి కావొద్దని ఎక్కడైన కబ్జాలకు గురైతే తన ద్రుష్టికి తీసుకురావాలన్నారు. కార్యకర్తలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేసారు. పిసిసి ప్రధాన కార్యదర్శి పోతున్న ప్రమోద్ కుమార్ డెలివరీ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు గ్రంధాల చైర్మన్ ఆవేజ్ చిస్తి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, మండల అధ్యక్షుడు ఎలిమినేట్ కృష్ణారెడ్డి, టౌన్ అధ్యక్షుడు కూర వెంకటేష్, కౌన్సిలర్లు వెంకటేష్ ఈరపాక నరసింహ, కృష్ణ యాదవ్, ప్రదీప్ , గంగాధర్, రఘుబాబు లాలరాజ్ మైసూర్, ఫకీర్ కొండల్ రెడ్డి , బాలరాజు వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయసంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు.

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 12



మహాబూబాబాద్ జిల్లాస్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలను తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలంకరణ చేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశాన్ని జాగృతం చేయడమే కాకుండా అమెరికా ఇంగ్లాండ్ లలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసంల ద్వారా, వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి అతనికి ఉంది. గురువుగారి కోరిక మేరకు అమెరికాకు వెళ్లి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశాడు. భారతదేశాన్ని ప్రేమించి భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. అతని వాగ్దాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతోమంది అతనికి శిష్యులయ్యారు. పాశ్చాత్య దేశాలలో అడుగుపెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనే. తిరిగి భారతదేశం వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. "లేవండి... మేల్కొనండి.. గమ్యం చేరేవరకు విశ్రమించకండి". అన్న స్వామి వివేకానంద గారి ప్రేరణాత్మక పిలుపు నేటి యువతకు స్ఫూర్తిదాయకం.39 ఏళ్ల వయసులోనే మరణించాడు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించింది. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల అధ్యక్షులు మేరుగు రమేష్, గంధం వెంకన్న, రాజేందర్ మొదలు వారు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ పేద ప్రజల జీవితాలలో వెలుగు నింపాలి

**సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం,,**



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

భువనగిరి పట్టణ 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ దళిత ఐక్యవేదిక అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మహిళలు ఎంతో చక్కగా సంక్రాంతి పండుగను ప్రతిబింబించే విధంగా వేసిన ముగ్గులను పరిశీలించి విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం చేసి మాట్లాడుతూ రైతులు ఆరు కాలం శ్రమించి పండించిన పంటను ఇంటికి తీసుకొచ్చి సంక్రాంతి పండుగ రోజు ఇంటికి కానుకలుకు వచ్చినట్లుగా భావిస్తూ మహిళలు రంగురంగులతో రంగవల్లికల వేసిన ముగ్గులలో గొబ్బెమ్మలు పెట్టి రైతు పండించిన ధాన్యాన్ని ముగ్గులలో పెట్టి భగవంతుని ప్రార్థిస్తుంటారు మన సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు తెలిసేటట్లుగా ఈముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలోనే ఎన్నికల ప్రచారంలో చెప్పినట్లు విధంగా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, వంటింటి గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పథకం పది లక్షల వరకు పెంచి పేదలు ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేసుకొనే విధంగా వెసులుబాటు కల్పించడం, ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం అలాగే 22 వేల కోట్లు రైతు రుణమాఫీ చేయడం అనేక సంక్షేమ పథకాలు అందించడం జరిగింది. మరియు ఈ నెల 26వ తేదీన 12 వేల రూపాయలు రైతు భరోసా అందిస్తామని రేషన్ కార్డులు లేని నిరుపేదలకు రేషన్ కార్డులు అందించడం మరిన్ని ఇంకా సంక్షేమ పథకాలు అమలు చేస్తా అని చెప్పి నిరంతరం ప్రజల మధ్యలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి 23వ వార్డు ప్రజలు అండగా ఉండాలని కోరడం జరిగింది, ముగ్గుల పోటీలలో 86 మంది పాల్గొనగా మొదటి బహుమతి జాలిగం జాలిగం సౌమ్య రెండవ బహుమతి సిరిపంగ జైత్ర మూడవ బహుమతి బర్రె భవ్యశ్రీ మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించడం జరిగింది ఈకార్యక్రమంలో పచ్చల కట్ట సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు రిటైర్డ్ ఎంఈఓ శ్రీ బండారు రవివర్ధన్ బర్రె ప్రభాకర్ గోపి బాబు కసరబోయిన సాయి మల్లేష్ నరేందర్ బుషపాక రవి గొంగటి నర్సింగరావు సుధాకర్ బర్రె స్వామి బాబి సాయి బర్రె కోటేష్ ప్రవీణ్ రాము నరసింహ యాదగిరి బాసాని అనిత ఎడ్ల రుక్మిణి దర్గాయి నికిత గొంగటి పరమేశ్వరి అరుణ తదితరులు పాల్గొనడం జరిగింది



**ముందస్తుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ... దయచేసి ఈవార్తను ప్రచురించవల్సిందిగా ప్రత్యేక ప్రార్థన.**

**మీజిశంతన్ రామరాజు.**

**భారతీయ యువతకు స్ఫూర్తిప్రదాత స్వామీ వివేకానంద శంతన్ రామరాజు,**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,**

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.**

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 12

మహబూబాబాద్జిభారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామీ వివేకానంద అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు స్థానిక వివేకానంద కూడలిలో స్వామీ వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ధరంసోత్ నారాయణ్ సింగ్ అధ్యక్షతన సిరిపురం వీరన్న ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శంతన్ రామరాజు పాల్గొన్నారు.ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ భాగవతం భక్తిమార్గాన్ని, మహాభారతం లక్ష్యసాధనను బోధిస్తే ఆధునిక భారతావనిలో స్వామివివేకానంద యువతను కార్యోన్ముఖులను చేసాడన్నారు. రామానుజాచార్యుల తర్వాత సనాతన భారతీయ గొప్పదనాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు స్వామివివేకానంద అని కొనియాడారు. 1863లో ఇదేరోజున బెంగాల్ లో జన్మించిన వివేకానంద రామకృష్ణ పరమహంస శిష్యునిగా వేదాంత, యోగ, తత్వశాస్త్రాల్లో సమాజంపై తనదైన ముద్ర వేసిన గొప్ప ఆధ్యాత్మికవేత్త అని అన్నాడు. మన సంస్కృతీ సంప్రదాయాల పట్ల, దేశంపట్ల, తల్లిదండ్రులపట్ల విధేయత కలగగాలని ఉద్బోధించి యువతను సన్మార్గంలో పెట్టారన్నారు. భారతీయ సనాతన గొప్ప వారసత్వ సంపదను భావితరాలకు అందించిన జ్ఞాని అని శ్లాఘించారు. వందలాది సంవత్సరాలుగా విదేశీ దండయాత్రలో నిద్రాణస్థితిలో ఉన్న భారతదేశాన్ని జాగృతం చెయ్యడమే కాకుండా తన ప్రసంగాలూ, వాదనలతో తన దేశ ప్రాచీన ఔన్నత్యాన్ని ప్రజ్వరిల్లజేసిన ఘనత వివేకానందుడిదని అన్నారు.ప్రపంచానికి పూజాగది అయిన భారతదేశాన్ని నిత్యం నిందించే పశ్యాత్య దేశాల్లో, అమెరికా, తూర్పు ఆసియా దేశాల్లో తన ప్రసంగాల ద్వారా వారిచే కొనియాడబడి దేశ ఖ్యాతిని పెంచిన మహెూన్నతుడు వివేకానందుడని ప్రశంసించారు. నేటి యువతకు వివేకానంద బోధనలు దిక్సూచి అని అన్నారు. వందేమాతరమనని నాలుక, భారతికి జైకొట్టని చేతులు, దేశం ఉన్నతి కోరని మేధస్సు వ్యర్థమని అట్టితనువు బ్రతికున్నా శవంతో సమానమని యువతకు ఉద్బోధించారు. తరతరాల ఈదేశ సంస్కృతిని సంహరించడానికి ఎన్నో శక్తులు ఎన్నో మార్గాల్లో విషం కక్కుతున్నాయనే నిజాన్ని ప్రతీ భారతీయుడు తెలుసుకోవాలన్నారు. మన దేశ పూర్వీకుల నిజమైన ఘనమైన చరిత్రను తిరిగి లిఖించుకోవాల్సిన సమయం సందర్భం వచ్చిందన్నారు. ధ్వంసమైన మన వారసత్వ సాంస్కృతిక సంపదకు పునర్వైభవం తేవాలని పిలుపునిచ్చారు.జీవించింది కొద్దికాలమే అయినా తన్జ్ఞానంతో ప్రపంచాన్నే ప్రభావితం చేసిన స్వామీ వివేకానంద 1902, జులై 4వ. తేదీన బేలూరు మఠంలో ధ్యానంచేసాడన్నారు. అనంతరం భక్తులకు శుక్లయజుర్వేద సంస్కృత వ్యాకరణాన్ని ప్రవచించి తన 39ఏండ్ల వయస్సులో ధ్యానంలోనే మహాసమాధి చెందిన గొప్ప భారతమాత ముద్దుబిడ్డని అన్నారు. వివేకానంద భారతీయులకు సదా స్మరామి అని, ఆ మహనీయుని ఆశయసాధనకు ప్రతీ భారతీయుడు నడుంబిగించాలన్నారు. ఇంకా ఈకార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండి సాయికిరణ్ నేత, గంద్రాతి మల్లేష్, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కార్యాలయం ఏర్పాటు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 12 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కార్యాలయంమహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పాత కల్లు కాంపౌండ్ ఎదురుగా (సాయినాద్ జ్యువలరీ ఎదురుగా) ఉన్న బిల్డింగ్ నందు 2వ అంతస్తులో తేది 12-1-2025 ఆదివారం రోజున ఉదయం 11గంటలకు ప్రారంభించారు, ముఖ్య అతిధిగా బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్, పాల్గొన్నారు,జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్,. అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి కొడుపుగంటి శ్రీధర్, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ల విష్ణు గారి ఆధ్వర్యంలో ,రిబ్బన్ కట్ చేసి జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమం లో గౌడ సంఘాల జేఏసీ కన్వీనర్ సమ్మెట వెంకన్న గౌడ్,గౌరవ సలహాదారులు, బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్ ముత్యం వెంకన్న గౌడ్,తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు జెరిపోతుల వెంకన్న గౌడ్,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ, చిన్న గూడూరు మండల అధ్యక్షులు గునిగంటి కమలాకర్ గౌడ్,ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి రమణబోయినా వీరన్న, యాదవ సంఘం జిల్లా కార్యదర్శి వాళ్ళలా శ్రీనివాస్ యాదవ్,పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు, వేముల వెంకన్న, మహిళ అధ్యక్షులు చెన్నూరి విజయలక్ష్మి,, రజక సంఘం టౌన్ బాద్యులు నిమ్మని శ్రీనివాస్,జిల్లా వివిధ కుల సంఘ బాద్యులు ఈ కార్యక్రమం లో పాల్గొని మహాత్మా జ్యోతి బా పూలె, సావిత్రి బా,పూలె, మరియు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,చిత్ర పాటలకు,పూలమాలవేసి నివ్వాళ్ళు అర్పించారు, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ బిసి లకు చట్ట సభలాల్లో రాజకీయ రిజర్వేషన్ రావాలని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం బీసీలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి,బీసీలకు రెండు వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టాలి, తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు బీసీల జనాభా ప్రాతిపదిక ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ ఇవ్వాలని, ఈ మధ్యలో వివిధ వార్తలల్లో కొన్ని తప్పుడు కథనాలు వస్తున్నాయని, బీసీలు 55% శాతం మాత్రమే అని అనే తప్పుడు కథనాలు చెబుతున్నారు,కానీ బీసీల కులగనన్న ప్రకారం 65% శాతం



ఉంటారని, వాటి ప్రకారమే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నాము అని అన్నారు, బహుజన రాజ్యం బలపడిందని, రేపు రాబోయేది బీసీ రాజ్యమే అని అన్నారు, ఏ పార్టీలైనా ఇప్పుడు బీసీ వాదమే ఎత్తుకుంటుందని, వాటి ప్రలోబాలకు లొంగకుండా బీసీలందరూ ఐక్యమై బిసి ల రాజ్యాధికారం సాధించేవరకు పోరాడాలి అన్నారు, జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని, జీవో 29 రద్దు చేయాలని, రేపు జరగబోయే స్థానిక సంస్థ ల ఎలక్షన్ లో బీసీలందరూ బీసీలకే ఓట్లు వేయాలని, బిసి రాజ్యాధికార సమితి అందరికీ అండదండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కార్యదర్శి రమణ బోయిన వీరన్న,మరిపెడ మండల అధ్యక్షులు సామకూరి కృష్ణ, నెల్లికుదురు మండల అధ్యక్షులు వారి పెల్లి ఉప్పలయ్య, టౌన్ బాధ్యులు గండి రాజేష్, కోడుపుగంటి వెంకన్న, వాళ్ళలా శ్రీనివాస్, వివిధ మండల బాధ్యులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు